గండిపేట్ మండల పరిధిలోని అప్పాజంక్షన్ టిఎస్పిఎ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ సుష్మ శంషాబాద్ మండల జెడ్పీటీసి నీరటి తన్వి రాజు ముదిరాజ్ హాజరైనారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం అని సూచించారు.

–రాజేంద్రనగర్, జనవరి 25 (యదార్థవాది)

## నాగారంలో ఘనంగా ఓటరు దినోత్సవం




**కీసర, జనవరి 25 (యదార్థవాది)** నాగారం మున్సిపల్ కార్యాలయం ముందు చైర్మన్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా 13వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రమాణ చేస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 17 సంవత్సరాలు నిండిన విద్యార్థులు అందరూ తమ పేరును ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం పరిరక్షణకు ఓటు పట్టు కొమ్మలాంటిదని తెలిపారు. ఓటరు దినోత్సవ ప్రాధాన్యతను, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు విలువను వివరిస్తూ ఇటువంటి గొప్ప ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వాణి రెడ్డి, చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



**పెద్ద శంకరంపేట, జనవరి 25 (యదార్థవాది):** జాతీయ ఓటర్ దినోత్సవన్ని పురస్కరించుకునిశంకరంపేట మండలంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. పేట లో కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, స్థానిక గాంధీ చౌరస్తా వద్ద ప్రతిజ్ఞ చేయించారు. 18 ఏళ్లు నిండిన వారు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకొని, సమర్థవంత మైన నాయకుడిని ఎన్నుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చరణ్ సింగ్,కళాశాల ప్రిన్సిపాల్ అవానిష్ రెడ్డి, ఎస్సై బాలరాజు కళాశాల అధ్యాపకులు ప్రభాకర్, శ్రీశైలం రాజు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ నివారణ కోసం కంటి వెలుగు



**రాజేంద్రనగర్, జనవరి 25 (యదార్థవాది):** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి కంటిచూపు సమస్య లేకుండా చేసేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి కంటి వెలుగు పథకం ద్వారా ప్రతి ఒక్కరికీ కంటి వైద్యం అందించడం జరుగుతుందని శంషాబాద్ మండల జడ్పిటిసి నీరటి తన్విరాజ్ ముదిరాజ్ అన్నారు. బుధవారం శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన శంషాబాద్ మండల జడ్పిటిసి రంగారెడ్డి జిల్లా ఫ్లోర్ లీడర్ నీరటి తన్విరాజ్ ముదిరాజ్. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అందత్వ నివారణ కోసం కెసిఆర్ ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. కావున ప్రజలందరూ కంటి చూపును పరీక్ష చేసుకొని మెరుగుపరుచుకోవాలని కోరడంజరిగిందనితెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ తొంట గౌతమి అశోక్ సర్పంచ్లు సునీగంటి సిద్ధులు కే.రాజ్ కుమార్ డాక్టర్ దివ్య వార్డు సభ్యుడు టి.కుమార్ గౌడ్ బ్యాగరి గిరి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లింగం నరసింహ పాల్గొన్నారు.

## సుల్తాన్ పల్లిలో ఈద్గా నిర్మాణం

### సుల్తాన్ పల్లి గ్రామ సర్పంచ్ దండు ఇస్తారి



**రాజేంద్రనగర్, జనవరి 25 (యదార్థవాది):** ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని వారి అభివృద్ధి కోసం కృషి చేయడమే నా ప్రథమ లక్ష్యమని సుల్తాన్ పల్లి గ్రామ సర్పంచ్ దండు ఇస్తారి తెలిపారు. బుధవారం శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామంలో దోనర్ల సహకారంతో సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షులు దండు ఇస్తారి గ్రామంలో ఈద్గా నిర్మించడం కోసం పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామా ముఖ్య నాయకులు మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

పవిత్రమైందని తెలిపారు. దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. నిజాయితీగల అభ్యర్థులకు ఓటు వేయాలన్నారు. 18 ఏళ్ల నిండిన యువతి, యువకులు ఓటర్ గా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. సంవత్సరానికి నాలుగు సార్లు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కొత్త ఓటర్లు తమ అభిప్రాయాలను తెలియజేశారు. మై భారత్ హెూ భారతదేశంలో అన్ని రకాల భాషలు ఉన్నాయని, కుల, మతాలకతీతంగా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రాన్స్ జెండర్లకు ,



దివ్యాంగులకు సన్మానం చేశారు. కొత్త ఓటర్లకు గుర్తింపు కార్డులను అందజేశారు. సమావేశంలో, అడిషనల్ ఎస్పీ అన్యోన్య, శిక్షణ కలెక్టర్ శివేంద్రప్రతాప్, ఆర్డీవో శ్రీనివాసరెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల పర్యవేక్షకుడు సాయి భుజంగరావు, ఏవో రవీందర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కిష్టయ్య, వైస్ ప్రిన్సిపల్ చంద్రకాంత్, తెలుగు ప్రొఫెసర్ శంకర్, తాసిల్దార్ వెంకట్రావు, ఎన్నికల విభాగం అధికారులు నరేందర్, శ్రావణి, ఇంద్ర ప్రియదర్శిని పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవానికి సర్వం సిద్ధం

### వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్



**మేడ్చల్ జిల్లా కలెక్టరేట్, జనవరి 25 (యదార్థవాది):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో గురువారం జరగనున్న గణతంత్ర దినోత్సవానికి సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అందరికీ అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం శామీర్ పేటలోని కలెక్టరేట్ ఆవరణలో 74వ గణతంత్ర దినోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్తో కలిసి పరిశీలించారు. నూతనంగా నిర్మించిన కలెక్టరేట్ ఆవరణలో మొదటి సారిగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోనున్నందున ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ విషయంలో జాతీయ పతాకావిష్కరణ మొదలుకొని సభావేదిక, సభాస్థలి, ఆవరణలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే గణతంత్ర దినోత్సవానికి కలెక్టరేట్కు వచ్చే వీఐపీలు, అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులు, వారి కుటుంబాలు, మీడియా ప్రతినిధులతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటితో పాటు కుర్చీలు, టెంట్లతో పాటు అన్ని సదుపాయాలు కల్పించినట్లు అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి తెలిపారు. ప్రజల కోసం ప్రత్యేకంగా కుర్చీలు, షామియానాలు, విద్యుత్తు లైట్లు, తాగునీటి సదుపాయాలు కల్పించామని, కార్యక్రమానికి వచ్చేందుకు, వెళ్ళేందుకు వేర్వేరుగా దారులు ఏర్పాటు చేసి బ్యారీకేడ్లు ఏర్పాటు చేసి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు నర్సింహారెడ్డి తెలిపారు. అనంతరం సభావేదిక అలంకరణతో పాటు ఆయా విషయాలను అధికారులతో చర్చించి పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసమూర్తి, జిల్లా ఉద్యానవనశాఖ అధికారిణి నీరజాగాంధీ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిణి తనూజ, కలెక్టరేట్ ఏవో వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# యువతను క్రీడల్లో ప్రోత్సహించాలి

### వాదీ-ఏ. ముస్తఫా క్రికెట్ లీగ్ ను ప్రారంభించిన కార్తీక్ రెడ్డి



**పహాడీషరీఫ్,ఁజనవరి 25 (యదార్థవాది):** యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని క్రీడల్లో రాణించాలని బిఆర్ఎస్ నేత కార్తీక్ రెడ్డి అన్నారు. జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోనీ వాదీ-ఏ-ముస్తఫా లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. క్రికెట్ లీగ్ నిర్వాహ కమిటీ,స్థానిక ప్రజా ప్రతినిధులు సాదరంగా స్వాగతం పలికి పూలమాలతో శాలువాతో సన్మానించడం జరిగినది. యువ నాయకులు క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి కొంతసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత అన్ని రంగాల్లో రాణించాలని, అంచెలంచెలుగా రాష్ట్ర స్థాయిలో అంతర్ రాష్ట్రా స్థాయిలో ప్రతిభ కనబరచి ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జల్పల్లి మున్సిపాలిటీ రిప్రెజెంటేటివ్ వైస్ చైర్మన్ యూసఫ్ పటేల్, జల్పల్లి మున్సిపల్ కార్యనిర్వాహక అధ్యక్షుడు షేక్ జహంగీర్,కౌన్సిలర్లు శంషుద్దీన్, నాయకులు షేక్ అఫ్జల్, అబ్దుల్ రావుఫ్,షర్ఫుద్దీన్, జల్పల్లి మున్సిపాలిటీ బీసీ సెల్ అధ్యక్షుడు,ఉస్కెమూరి నిరంజన్ నేత,యూత్ నాయకులు మున్సిపాలిటీ మైనార్టీ అధ్యక్షుడు హుస్సేన్, బవాజీర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో ట్రాఫిక్ తిప్పలు



**నాచారం, జనవరి 25 (యదార్థవాది):** మల్లాపూర్ డివిజన్ విపరీతమైన ట్రాఫిక్ జామ్‌తో పాటు రోజురోజుకీ ట్రాఫిక్ పెరగడం కాకుండా స్థానికులు చాలా ఇబ్బందుల గురవుతున్నారని సుమారుగా శివ హోటల్ దగ్గర నుండి ఎన్ ఎఫ్ సి బ్రిడ్జ్ వరకు అదేవిధంగా హౌసింగ్ బోర్డ్ చౌరస్తా నుండి ఎన్ఎఫ్సీ బ్రిడ్జి వరకు ట్రాఫిక్ జామ్ కిలోమీటర్ల పొడుగు ఉండడంవల్ల ఆ రహదారి వాహనాలు వెళ్లాలంటే సుమారుగా గంట సమయం పడుతుందని వాహనదారులు తెలిపారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బంది ఉన్నప్పటికీ ఎన్ఎఫ్సీ బ్రిడ్జ్ వద్ద రోడ్డు చిన్నగా ఉండడం వల్ల అదేవిధంగా ఎలిఫెంట్ సర్కిల్ వద్ద శక్తి సాయి నగర్ గోకుల్ నగర్ నుంచి వచ్చే వాహనాలు హెచ్పీసీఎల్ వాహనాలు రావడంతో సరుకులు వద్ద ట్రాఫిక్ జామ్ కావడంతో పాటు చౌరస్తా నుంచి నాలుగు దారులు రద్దీగా వాహనాలు కిలోమీటర్ మేరకు వాహనాలు నిలిచిపోయాయి.

# ఓటు వజ్రాయుధం.. తాసీల్దార్ సుజాత



**చిలకలూరిపేట, జనవరి 25 (యదార్థవాది):** 13వ జాతియ ఓటర్ల దినోత్సవం సందర్భంగా చిలకలూరిపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని ఎస్ కె కె ఎస్ సి వి ఎస్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు ఓటు హక్కు అవగాహనా కార్యక్రమం రంగోలి, వ్యాసరచన, సంభాషణ, క్విజ్ పోటీలు నిర్వహించి,గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట మండల తహశీల్దారు సుజాత మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది ప్రజల చేతిలో దేశ తల రాతను మార్చే వజ్రాయుధం లాంటిదన్నారు. ఓటును సక్రమంగా వినియోగించుకుంటే దేశ సమగ్రాభివృద్ధి జరుగుతుందని, ముఖ్యంగా యువత ఈ దిశగా ఆలోచన చేసి దేశాభివృద్ధికి భాగ్యస్వాములు కావాలని కోరారు. మతం,జాతి,కులం,వర్గం,బేదాలకు అతీతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. మీ ఓటుహక్కును సక్రమంగా వినియోగించుకొని, ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ఎన్నికల్లో స్వేచ్ఛగా ఓటువేసి సుపరిపాలనకు తోడ్పడాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును అప్లై చేసుకోవాలని, ఓటు విలువను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్, బూతు లెవెల్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఢిల్లీ విద్యా సదస్సుకు హాజరైన మధు

### ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాదుల




**హైదరాబాద్, జనవరి 25 (యదార్థవాది):** సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్, సిఎస్ఎఫ్ అంతర్జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ఈనెల 24న న్యూఢిల్లీలోని ఇండియా హాబిటాట్ సెంటర్‌లో విద్యా సదస్సును నిర్వహించారు. ఎన్ఈపి 2020లో వివరించిన ప్రాథమిక విద్యా సంస్కరణలను ఉద్దేశపూర్వకంగా రూపొందించడానికి విద్యా రంగ నిపుణులు ఏకమయ్యారు. పాఠశాల పిల్లలలో అభ్యసన ఫలితాలను మెరుగుపరచడానికి అవసరమైన లక్ష్యాలు, సంస్కరణలను సాధించడానికి ప్రభుత్వం, పౌర సమాజం కీలక విద్యారంగ భాగస్వాములు కలసి ఎన్ఈపి 2020 లక్ష్యాలను సాధించుటకు రెండు చర్చా గోష్టిలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ ప్రసాద్ (ఐఏఎస్), సీఈఓ - జిల్లా పరిషత్, పూణే, డాక్టర్ జోసెఫ్ ఇమ్మాన్యువల్, డైరెక్టర్, (అకడమిక్స్), సెంట్రల్ బోర్డ్ ఫర్ సెకండరీ ఎడ్యుకేషన్,పౌర సమాజం నుండి నిపుణులు, డాక్టర్ పార్థ్ షా, సెంటర్ ఫర్ సివిల్ సొసైటీ వ్యవస్థాపకుడు భువన ఆనంద్, ట్రేయాస్‌బీ డాక్టర్ ప్రియాంక శర్మ, ఆస్ట్రేలియన్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ డైరెక్టర్ వైజయంతి శంకర్, డైరెక్టర్, సెంటర్ ఫర్ సైన్స్ ఆఫ్ స్టూడెంట్ లెర్నింగ్, నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్స్ అలయన్స్ ప్రెసిడెంట్ డాక్టర్ కులభూషణ్ శర్మ, టిఆర్ఎస్ఎంఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాదుల మధుసూధన్, దాదాపు 25 రాష్ట్రాల నుండి స్వతంత్ర పాఠశాలల సంఘాల ప్రతినిధులు, విద్యావేత్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి,గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మదసు శ్రీనివాస్,ఆత్మ కమిటీ చైర్మన్ వుడెం కృష్ణ రెడ్డి,వైస్ ఛైర్మన్ జకియిద్దిన్,స్థానిక కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, వంటేరు గోపాల్ రెడ్డి,బబ్బరి రజిత,బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా బేరాస ప్రజా ప్రతినిధులు, నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## కోర్టు భవనంలో కంటి వెలుగు శిబిరం



**కామారెడ్డి, జనవరి 25 (యదార్థవాది)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా ఫాక్సో కోర్టు భవనంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ న్యాయవాదులు కోర్ట్ సిబ్బంది కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి శ్రీదేవికి కళ్లద్దాలను కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి లక్ష్మణ్ సింగ్ వైద్యులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ వాల్ పోస్టర్ విడుదల



**కామారెడ్డి, జనవరి 25 (యదార్థవాది):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్ట్ భవనంలో జిల్లా జడ్జ్ మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కామారెడ్డి జిల్లా జడ్జి శ్రీదేవి అన్నారు. కామారెడ్డి పట్టణంలోని జిల్లా కోర్టులో బుధవారం జాతీయ లోక్ అదాలత్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సంవత్సరాల తరబడి వివాదంలో ఉన్న రెవెన్యూ, కుటుంబ సమస్యలకు లోక్ అదాలత్ ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, న్యాయవాదులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో ఓటరు దినోత్సవం



**తూప్రాన్, జనవరి 25 (యదార్థవాది):** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తూప్రాన్ పట్టణములోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ డిగ్రీ కాలేజ్ విద్యార్థినీ విద్యార్థులచే కలిసి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. దేశంలోని ప్రజలు తమ అమూల్యమైన ఓటును నోటుకు అమ్ముకోకూడదని మందుకు బానిసలు కాకూడదని వారి సందర్భంగా పేర్కొన్నారు. ఆర్ ఐ లు మాట్లాడుతూ 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేయించుకోవాలని అదేవిధముగా ప్రతి ఎలక్షన్‌లో కుల, మతాలకి అతీతముగా విధిగా ఓటు హక్కు వినియోగించు కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ. జయ భరత్ రెడ్డి రూరల్ ఆర్ఐ. నాగేష్, కాలేజీ ప్రిన్సిపల్, లెక్చరర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల జీవితాలకు.. రక్షణగా భారత రాజ్యాంగం



**తూప్రాన్, జనవరి 25 (యదార్థవాది):** ప్రజా ప్రతినిధుల కుర్చీకి ఆధారం భారత రాజ్యాంగమని, వాళ్ళ పదవికి ఆధారం భారత రాజ్యాంగమేనని, ప్రజల బతుకులకే ఆధారం భారత రాజ్యాంగమని" సామాజిక కార్యకర్త కమ్మరి శ్రీనివాసాచారి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. బుధవారం మధ్యాహ్నం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మధ్యంతరతీర్పును ఆయన స్వాగతించారు. రాజ్యాంగం మీద ప్రేమ, గౌరవం లేనోళ్ళకు హైకోర్టు తీర్పు చెంప పెట్టని శ్రీనివాసాచారి అభిప్రాయపడ్డారు. భారత రాజ్యాంగం దేశంలోనే అత్యున్నత చట్టమని, అన్ని చట్టాలకు మూలమైన చట్టమని దాన్ని గౌరవించడం అందరి బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. దేశ కాలమాన పరిస్థితులకు అనుగుణంగా పార్లమెంటుకు రాజ్యాంగాన్ని సవరించుకునే స్వయం దిద్దుబాటు లక్షణం కలిగి ఉండడం భారత రాజ్యాంగ ఔన్నత్యం అని ఆయన స్పష్టం చేశారు. ఏ ప్రభుత్వాలైనా రాజ్యాంగం అమలులోకి వచ్చిన 26 జనవరి తేదీ నాడు గణతంత్ర దినోత్సవాన్ని వేడుకగా జరుపుకున్నప్పుడే ఫెడరల్ స్ఫూర్తిని కాపాడినట్లు అవుతుందని శ్రీనివాసాచారి వివరించారు.



## క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే

రాజేంద్రనగర్ జనవరి 25 (యదార్థవాది) క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్థాయిని ప్రతి రోజు కాసేపు అయిన క్రిడలు ఆడేందుకు శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ కబడి పోటీలను రాజేంద్రనగర్ ఏసిపి గంగాధర్ కార్పొరేటర్ అర్చనతో కలసి ప్రారంభించిన ప్రకాష్ గౌడ్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న క్రీడా పోటీలో ప్రతి ఒక్కరు పాల్గొని తమ తమ సత్తా చాటి బహుమతులను గేలుచు కోవాలని పేర్కొన్నారు. ఎస్సై ఇంద్రసేనారెడ్డి క్లబ్ సభ్యులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ



రామంతపూర్ జనవరి 25 (యదార్థవాది) రామంతపూర్ డివిజన్ ప్రగతి నగర్ ఓల్డ్ రామంతపూర్ కాలనీ లలో దాదాపు రూ.80 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, స్ట్రామ్ వాటర్ డ్రైన్, నూతన ట్రాన్స్ఫర్మర్ ఏర్పాటు, అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బేతీ సుభాష్ రెడ్డి , రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణితో కలిసి భూమి పూజ చేశారు. ప్రగతి నగర్ , ఓల్డ్ రామంతపూర్ కాలనీలలో పలు అభివృద్ధి పనులను వారు ప్రారంభించారు. దాదాపు రూ.80 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, స్ట్రామ్ వాటర్ డ్రైన్ నూతన ట్రాన్స్ఫర్మర్ ఏర్పాటు, అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులు డి. ఈ. నాగ నాగమణి జలమండలి అధికారులు విద్యుత్ అధికారులు సూర్యనారాయణ, రాములు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి గడ్డం రవికుమార్ ఎం డి ముస్తాక్ తిప్పని సంపత్ సూరం శంకర్ మధు, విజయ్ స్వప్న, ప్రగతి నగర్ కాలనీ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, కాలనీ వాసులు బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐటిఎఫ్ పోస్టర్ ఆవిష్కరించిన డిఎస్పి




వేములవాడ రూరల్ జనవరి 25 (యదార్థవాది) తెలంగాణ రాష్ట్రంలోని జానపద కళాకారులు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇండస్ట్రీ ఆఫ్ తెలంగాణ ఫోక్ అనే సంస్థను వేములవాడలో ఏర్పాటు చేసి యూట్యూబ్ తల్లి గోగు లమ్మకు బోనాలు అనే కార్యక్రమంతో ఫిబ్రవరి ఐదవ తేదీన వేములవాడ బద్దీ పోచమ్మ అమ్మవారికి బోనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఐ టి ఎఫ్ సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడ డిఎస్పి నాగేంద్ర చారి చేతుల మీదుగా కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించారు. రాష్ట్రంలోని రెండు వేల మంది జానపద కళాకారులతో కనీవిని ఎరగని రీతిలో నిర్వహించే కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని ఐటిఎఫ్ సంస్థ నిర్వాహకులు పిలుపునిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాట్ల తిరుపతి మారం ప్రవీణ్ బుర్ర నటరాజ్, తాళ్లపల్లి నాగరాజ్ రమ్య శ్రీ డాక్టర్ నరేష్ మిద్దె వినీత్ గణేష్ పాల్గొన్నారు.

## బొబ్బిలిలో కమిషనర్ పర్యటన



బొబ్బిలి జనవరి 25 (యదార్థవాది) బొబ్బిలి మున్సిపల్ కమిషనర్ ఎస్. శ్రీనివాసరావు బుధవారం పట్టణ క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా సానిటరీ ఇన్స్పెక్టర్ పర్యావరణ ఇంజనీరు వార్డు శానిటైజేషన్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో వీధి జంగాల వీధి, రావు వారి వీధి, జిల్లా వీధి ఏరియాలలో పర్యటించారు. ఇంటింటి చెత్త సేకరణ పరిశీలించారు. డ్రై క్లీనింగ్ పరిశీలించి పారిశుద్ధ్య కార్మికులకు సూచనలు జారీ చేశారు, రోడ్ల పైన ఉన్న చెట్లను తొలగించాలని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని,డ్రైన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. ప్రతిరోజు ఫాగింగు స్ప్రేయింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని సానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు.

## గణతంత్ర దినోత్సవ ఆహ్వానం



మేడ్చల్ జిల్లా కలెక్టరెట్ జనవరి 25(యదార్థ వాది) భారత దేశ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్ పేట లోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ ప్రాంగణం పెరేడ్ గ్రౌండ్స్ లో కార్యాయం ప్రాంణంలో గురువారం జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉదయం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి 9.35 గంటలకు పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం 9.50 గంటలకు గణతంత్ర దినోత్సవ సందేశం, ఉదయం 10.20 గంటలకు విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత అవార్డుల ప్రధానం వందన సమర్పణ కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరు కావాలని ఆహ్వానించారు.

# పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

**ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా మహా సభలను జయప్రదం చేయాలి**
**గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి**
**బయ్యారంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పాలి**
**లంబాడా హక్కుల పోరాట సమితి కార్యదర్శి గుగులోతు భీమా నాయక్**



కురవి జనవరి 25(యదార్థవాది) ఫిబ్రవరి 5న కొరవి లో జరిగే లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోతు భీమా నాయక్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనులపై, దళితులపై దాడులు పెరిగి పోయాయని10 శాతం రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం గిరిజనులకు చట్టబద్ధత కల్పించి 10 శాతం రిజర్వేషన్ అమలు కోసం కృషి చేయాలన్నారు. అటవీ సంపద మొత్తం కార్పొరేట్లకు అప్పజెప్పేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. రాష్ట్రంలో సాగు చేసు కుంటున్నా పోడు భూములకు తక్షణమే పట్టాలు అందజేయాలని, బయ్యారంలో ఉక్కు కర్మాగారం నిర్మించాలని, తండాల అభివృద్ధికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి, ప్రతి తండాకు కోటి రూపాయల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ జిల్లా మహాసభలకు ముఖ్య వక్తగా ప్రొఫెసర్ కాసిం, ఉస్మానియా యూనివర్సిటీ, ఎల్ హెచ్ పి యస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బెళ్ళయ నాయక్ అతిధులుగా హాజరు అవుతున్నారని వెల్లడించారు. జిల్లా మహాసభల్లో రాజకీయ భవిష్యత్తు కార్యచరణ రూపొందించి పోరాటాలకు సిద్ధమవుతామని అన్నారు. గిరిజన సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్స్ పాటు మాజీ ప్రజా ప్రతినిధులు అందరూ హాజరై గిరిజన హక్కుల కోసం తోడ్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ఇన్చార్జి తేజవత్ వినోద్ నాయక్ మండల నాయకులు భూక్యా రవి నాయక్ సురేష్ నాయక్ రంజిత్ నాయక్ గణేష్ నాయక్,నవీన్ నాయక్ వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే రోజు నాలుగు మోకాలి ఆపరేషన్ లు విజయవంతం



వేములవాడ 25 జనవరి (యదార్థవాది) ఏరియా దవాఖానలో జరిగిన నాలుగు మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలను విజయవంతంగా పూర్తి చేశారని డాక్టర్ మహేష్ రావు తెలిపారు.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు జిల్లా మంత్రి కేటీఆర్ ,ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు సహకారంతో రోగులకు ప్రభుత్వ ఆస్పత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్ మహేష్ రావు తెలిపారు. వేములవాడ మండలంలో ఫాజల్ నగర్ గ్రామానికి చెందిన చిందం వీరవ్వ (62), మెట్పల్లి మండలంలో మసాయిపేట్ గ్రామానికి చెందిన కట్టే పెద్ద లక్ష్మి (56), కథలాపూర్ మండలంలోని బొమ్మన గ్రామానికి చెందిన జుంబారాతి చిన్న నరసయ్య(55), కథలాపూర్ మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన ఇస్లావత్ చంద్రు(74) మోకాలు సంబంధించిన జబ్బుతో బాధ బాధపడుతూ ఏరియా ఆస్పత్రికి రావడం జరిగింది. సదరు రోగిని పరీక్షించి వైద్య పరీక్షలు నిర్వహించి మోకాలు మార్పిడి చికిత్స అవసరమని గుర్తించాము. దీంతో ఆరోగ్యశ్రీ ద్వారా వేములవాడ లోని ఆస్పత్రిలో ఈ చికిత్సను పూర్తిగా ప్రభుత్వం సహకారంతో ఉచితంగా అందించడం జరిగింది. ఈ శస్త్రచికిత్సలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రేగులపాటి మహేష్ రావు ఆధ్వర్యంలో వైద్య బృందం డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ శశి, డాక్టర్ తిరుపతి, డాక్టర్ వెంకట్, స్టాఫ్ నర్స్ భాగ్యలక్ష్మి , అరుణ్ సాయి, కావ్య, ఓటి సిబ్బంది శానిటేషన్ సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు.

# ఉప్పల్ లో రోడ్డు పనులకు శంకుస్థాపన



ఉప్పల్, జనవరి 25 (యదార్థవాది): ఉప్పల్ లో రూ.77 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ మందుముల రజితా రెడ్డి శంకుస్థాపన చేశారు. భరత్ నగర్ మాల్ మైసమ్మ దేవాలయం మార్గంలోని సీసీ రోడ్ ,ఉప్పల్‌లోని బస్టాండు వెనుకాల గాంధీనగర్ నుంచి కూరగాయల మార్కెట్‌కు పోయే మార్గంలో రోడ్డు అధ్వన్నంగా మారింది. సీసీ రోడ్డు నిర్మాణం కోసం కార్పొరేటర్ రజితా రెడ్డి జీహెచ్ ఎంసీ నుంచి రూ.77 లక్షల నిధులను మంజూరు చేయించారు. బుధవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే తో కలిసి కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో బోరంపేట కృష్ణ ముదిరాజ్ ఈగ పాండు బాకారం లక్ష్మణ్ ఈగ అంజయ్య పండ్ల బాలయ్య ఈగ బాబు మహంకాళి రాజు సుంకు శేఖర్ రెడ్డి ఉల్పా రాజు ,సల్ల ప్రభాకర్ రెడ్డి గౌరిగ జంగీర్ బింగి రవి గౌడ్ మంద మురళి కృష్ణ రెడ్డి రంగుల శేఖర్ ముదిరాజ్ ,పాలడుగు లక్ష్మణ్ ,గౌరిగ సీను ,ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి గౌరిగే మహేష్ బోరంపేట రామ్ ,కావలి హరి ముదిరాజ్ ,పూజారి హనుమంత్ రాఘవేందర్ రాంచందర్ తలారి జంగీర్ సుమన్ రెడ్డి ,దేశ వెంకటేష్ ,ప్రేమ్ గౌరిగె నరేష్ పండ్ల మల్లేష్ కావాలి రామ్ బచ్చ రామ్ ,కాయల చిన్న ,యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి మెనంపల్లి కిషోర్ గౌడ్ మహేందర్ రెడ్డి ,సాయి కుమార్ ,బాబీ,చంద్రశేఖర్ ,శివ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ నాటికి హెచ్‌పిసిఎల్ విస్తరణ పూర్తి



విశాఖపట్నం జనవరి 25 (యదార్థవాది) ఈ ఏడాది డిసెంబర్ నాటికి హెచ్ పి సి ఎల్ విస్తరణ పూర్తయితే ఇతర రిఫైనరీలపై 15 శాతం ఆధారపడటం తగ్గుతుంది. దీంతో హెచ్ పి సి ఎల్ మరింత ఆర్థికంగా బలపడుతుంది. దేశవ్యాప్తంగా ఇప్పటికే హెచ్ పి సి ఎల్ పెట్రో ఉత్పత్తులలో భారీ నెట్వర్క్ కలిగి ఉంది.ఈ ఏడాది విశాఖపట్నం రిఫైనరీ విస్తరణ అయిన తర్వాత హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ రవాణా ఇంధనాల సరఫరాల కోసం ఇతర రిఫైనరీలపై ఆధారపడటం 15 శాతం పర్సెంట్ తగ్గడం ఖాయమని హెచ్ పి సిఎల్ సంతోష్ చైర్మన్ పుష్ప కుమార్ జోషి తెలిపారు. జూన్ నాటికి విశాఖపట్నం రిఫైనరీ సామర్థ్యం ఏడాదికి 8.5 మిలియన్ టన్నుల నుంచి 15 మిలియన్ టన్నులకు పెరుగుతుందని డిసెంబర్ నాటికి స్థిరీకరించి పూర్తి సామర్థ్యంతో పనిచేయడం ప్రారంభిస్తుందని ఆయన తెలిపారు. రిఫైనరీలలో ఉత్పత్తి చేసే ఉత్పత్తుల కంటే రెట్టింపు ఉత్పత్తులను మార్కెట్ చేస్తామని సంస్థ అధికారులు చెబుతున్నారు.రిఫైనరీ సోర్సింగ్ కోసం ఇతరులపై ఆధారపడటాన్ని తగ్గించడంలో విస్తరణ సహాయపడుతుంది.దీంతో కచ్చితంగా మెరుగైన ఫలితాలను హెచ్ పిసిఎల్ సాధించడం ఖాయం. విశాఖపట్నం రిఫైనరీ పూర్తి సామర్థ్యంతో పనిచేయడం ప్రారంభించిన తర్వాత ఇతర రిఫైనర్లపై సరఫరా ఆధారపడటం దాదాపు 35 శాతం తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు.

# నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

చిలుకా నగర్ జనవరి 25 (యదార్థవాది) చిల్కానగర్ డివిజన్ రాఘవేంద్ర నగర్ కాలనీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు టంకశాల అశోక్ వీధిలో నిర్మిస్తున్న నూతన సిసి రోడ్డు పనులను చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి అధికారులు ఈఈ నాగేందర్, డిఈ నిఖిల్ రెడ్డి,ఏఈ రాజ్ కుమార్ లతో కలిసి పర్యవేక్షించారు. సీతారామ కాలనీ ఎన్జీఆర్ఐ కాంపౌండ్ వాల్ నుండి రాఘవేంద్ర నగర్ కాలనీ వినాయక టెంపుల్ వరకు నిర్మించిన స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్ లైన్ పైన నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను అధికారులతో పర్యవేక్షించారు. కార్పొరేటర్ గీత ప్రవీణ్ డివిజన్ అభివృద్ధి కోసం నిర్విరామంగా కృషి చేస్తున్నారని ప్రతి రోజు ప్రజల్లో ఉంటూ పజల మన్నలను పొందుతున్నారని టంకశాల అశోక్ కార్పొరేటర్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్, రామానుజన్, అల్లిబిలీ మహేందర్, బింగి శ్రీనివాస్, బాణాల నారాయణ రెడ్డి, రమేష్ ఫోటో బాలు,గూడూరు రమేష్, బాలు, మహిళా నాయకులు షహనాజ్, సత్యవతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





# ఔషధ మొక్కలు నాటిన విద్యార్థులు

విశాఖపట్నం జనవరి 25 (యదార్థవాది) విశాఖ ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ గ్రౌండ్స్ లో ఏఎస్ రాజా మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులు ఔషధ గుణాలు గలపాలు రకాల మొక్కలను బుధవారం నాటారు ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా ఆంధ్ర యూనివర్సిటీ ఉపకులపతి ప్రసాద్ రెడ్డి ఏ యూ ఎన్ ఎస్ ఎస్ విభాగ అధికారుల పిలుపుమేరకు చేపట్టామని ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఏఎస్ రాజా మహిళా జూనియర్ కళాశాల జూనియర్ కళాశాల యూనిట్ పర్యవేక్షకులు దేవి అనిత పేర్కొన్నారు. దేవి ఊర్మిళాదేవి పేర్కొన్నారు ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని చెన్న ప్రణాళిక మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల అవి చెట్లుగా మారి వాడికి ఎంతో ఆరోగ్యకరమైన మానవాళికి ఎంతో ఆరోగ్యకరమైన ఆక్సిజన్ అందిస్తుందన్నారు.ప్రతి ఒక్కరూ తమ వంతుగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. గుణాలు గల మొక్కలు నాటి ఆవశ్యకత ని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రాజా మహిళా జూనియర్ కాలేజ్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి

కోరుట్ల జనవరి 25 (యదార్థవాది) కోరుట్ల మండలం యూసఫ్ నగర్ గ్రామంలో అనారోగ్యంతో మరణించి నటువంటి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చొప్పరి గంగాధర్ కోటగిరి అంజయ్య గౌడ్ వాళ్ల కుటుంబ సభ్యులను బుధవారం టిపిసిసి నేత జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు.వారితో పాటు యూసఫ్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర లింబాద్రి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమండ్ల సత్యనారాయణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు కోటగిరి అంజయ్య కోటగిరి రాజా గౌడ్ శ్రీను,తుక్కయ్య,బొద్దుల ధనుంజయ్,చొప్పరి నారాయణ రుద్రవేణి ముత్తయ్య తదితరులు ఉన్నారు.

## పేకాటరాయుల్ల అరెస్టు



విశాఖ, జనవరి 25, (యదార్థవాది) విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గ పరిధి అల్లు వారి గ్రామంలో పేకాటయులపై టాస్కోర్స్ పోలీస్ కొరడా జులిపించారు, అల్లువారి గ్రామంలో కొందరూ గుర్తు తెలియని వ్యక్తులు పేకాట ఆడుతుండగా పోలీసులు ఆకస్మాత్తుగా దాడి చేసి 10 మందిని పట్టుకొని వారి దగ్గర నుంచి దాదాపు లక్షా 10 వేల రూపాయలను పేకముక్కలను, చరవాణిలను స్వాధీనం చేసుకొని రిమాండుకు తరలించారు.బీమిలి పోలీసుల నిఘా వల్లే వారిని పట్టుకోగలిగమని ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో ఇటువంటి చట్ట వ్యతిరేకమైన పనులు చేస్తే చట్టమైన పరమైన చర్యలు తీసుకుంటామని భీమిలి సిఐ లక్ష్మమూర్తి హెచ్చరించారు.

## రేషన్ కార్డుకు రెండు కేజీల గోధుమ పిండి

**పైలెట్ ప్రాజెక్టుగా అనకాపల్లి ఎంపిక**




అనకాపల్లి జనవరి 25(యదార్థవాది) జిల్లాలోని యలమంచిలి నర్సీపట్నం మున్సిపాలిటిల పరిధిలో రేషన్ కార్డులకు ఫిబ్రవరి నెలలో రెండు కేజీలు చొప్పున గోధుమపిండి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టి రెండు మున్సిపాలిటీలతో పాటు జీవీఎంసీ పరిధిలోకి వచ్చే అనకాపల్లి పట్నంలో అమలు చేస్తున్నారు. కేజీ 17 రూపాయలకి విక్రయించాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎంపిక చేసిన కొన్ని జిల్లాలలో అనకాపల్లి జిల్లాకి అవకాశం దక్కింది.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



చోడవరం జనవరి 25(యదార్థవాది) జిల్లా రెవెన్యూ అధికారి అనకాపల్లి వారి ఆదేశాల మేరకు బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు వారి సిబ్బంది సమక్షంలో ఈ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. అనకాపల్లి సామాజిక అటవీ విభాగ పరిధిలో రేంజ్ అధికారి లావణ్య ఫారెస్ట్ సెక్షన్ అధికారి పైడిరాజు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. చోడవరం రేంజ్ పరిధిలో ఫారెస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమణ ఫారెస్ట్ అధికార సూర్యనారాయణమూర్తి సిబ్బంది పాల్గొన్నారు. ఓటర్ల ప్రతిజ్ఞ భారతదేశ ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో ప్రజాస్వామ్య సాంప్రదాయాలను స్వేచ్ఛ నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామని మతం జాతి,కులం,వర్గం,భాష లేదా ఎటువంటి ఒత్తిడి ల కు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు చేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని రాష్ట్ర ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంప లక్ష్మణ్ పర్యవేక్షించారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.